ఎలగందల్
# టైమ్స్
సంపుటి: 02
సంచిక: 277
ప్రతి అక్షరం ప్రజల కోసం..
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | గురువారం 10, ఏప్రిల్ 2025



## బొమ్మ కుటుంబానికి గంగుల పరామర్శ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న సోదరుని సతీమణి చిలుకమ్మ దశదిన కర్మ సందర్భంగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నేతలు కొండా దేవయ్య, కర్ర శ్రీహరి, వొంటెల రత్నాకర్, కర్ర రాజశేఖర్ తదితరులు బొమ్మ కుటుంబ సభ్యులు బొమ్మ పవన్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, బొమ్మ రాధాకృష్ణను పరామర్శించి ఈ సందర్భంగా చిలుకమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు.






3
ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం

# కాకా రేపుతున్న డీసీసీ

## అధ్యక్ష పదవికి పోటాపోటీ డీసీసీలకు ఏఐసీసీ ఫుల్ పవర్స్

మంత్రుల మధ్య ఏకాభిప్రాయమే సమస్య

పెరుగుతున్న ఆశావహుల సంఖ్య








కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎవరిని వరించనున్న దానిపై ఇప్పుడు జిల్లాలో ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. రానున్న కాలంలో పార్టీ వ్యవహారాల్లో డీసీసీ అధ్యక్షులే కీలక పాత్ర పోషించనున్నారంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే బుధవారం సీడబ్ల్యూసీ సమావేశంలో చేసిన ప్రకటన పార్టీ నేతల్లో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. ఇప్పటికే పలువురు నేతలు ఈ పదవిని ఆశిస్తూ పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తుండగా.. తాజా ప్రకటనతో మరికొందరు కూడా రేసులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని దక్కించుకోవడానికి నేతలు గట్టిగా పోటీపడుతున్నారు. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తనను ఆ బాధ్యతల నుంచి తప్పించాలంటూ రెండేళ్ళుగా మొర పెట్టుకుంటున్నా ప్రత్యామ్నాయ నేత కానరాక నాటి పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆయనను కొనసాగించుకుంటూ వచ్చారు. రేవంత్ రెడ్డి స్థానంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించి నెలలు గడుస్తున్నా కూడా కొత్త కార్యవర్గం, డీసీసీ అధ్యక్షుల నియామకం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. జాప్యం జరుగుతున్న కొద్ది ఈ పదవిని ఆశిస్తున్న నేతల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నేతలందరూ ఇప్పుడు ఆ అవకాశం కనిపించకపోవడంతో ముందస్తుగా డీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్నారు. ఒకవైపు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తూనే మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కనుసన్నల్లో పడేందుకు నానాతంటాలు పడుతున్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జిగా మీనాక్షి నటరాజన్ ఇటీవలే బాధ్యతలు చేపట్టడంతో నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేపట్టారు. - కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

2

## ప్రజాప్రయోజనాల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా అబ్దుల్ రెహమాన్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రజా ప్రయోజనాల పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా అబ్దుల్ రెహమాన్ బిన్ మహమ్మద్ ని నియామకం చేయడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ..సేవా స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ అవినీతి మీద పోరాడుతానని నా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అమీర్‌కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



## వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాము

**సైఫ్ ఉల్లా ఖాలీద్, టిపిసిసి మైనారిటీ సెల్ వైస్ చైర్మన్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** టీపీసీసీ మైనారిటీ సెల్ వైస్ ఛైర్మన్ సైఫ్ ఉల్లా ఖాలీద్ ఈ నెల 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు కు నిరసనగా చేపట్టనున్న మిలియన్ మార్చ్ కు సంబంధించి కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్ గా నియమితులైనారు ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రెస్ మీట్ కు విచ్చేయడం జరిగింది. అనంతరం వారు కరీంనగర్ రాజన్న సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులతో పాటు పలువురు మైనారిటీ నేతలతో కలిసి జిల్లా కలెక్టర్ గారికి వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కు వ్రాసిన వినతి పత్రంలో పొందుపరిచిన అంశాలపై సైఫ్ ఉల్లా ఖాలీద్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం పార్లమెంటులో ఆమోదించబడిన వక్ఫ్ సవరణ చట్టం 2024 ను తీవ్రంగా వ్యతిరేకిస్తూన్నాము అని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు పెద్దపెల్లి కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్. కె. అక్బర్ అలీ, సిరిసిల్ల కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్. కె. సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు నెహల్ అహ్మద్, లఏక్ ఖాద్రి, నాయకులు ఖాజా ఖాన్, ఎండి కలిముద్దీన్, సయ్యద్ కరీం, ఎండి ఫెరోజ్, జమాలుద్దీన్, వికార్ అహ్మద్ ఖాన్, జహంగీర్, రఫీక్, హనీఫ్ షబానా మహమ్మద్ ఆరిఫ్ ఖాన్ షాకీర్ బషీర్ అల్తాఫ్ అహ్మద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



# కాకా రేపుతున్న డీసీసీ

- అధ్యక్ష పదవికి పోటాపోటీ
- డీసీసీలకు ఏఐసీసీ ఫుల్ పవర్స్
- మంత్రుల మధ్య ఏకాభిప్రాయమే సమస్య
- పెరుగుతున్న ఆశావహుల సంఖ్య

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

*కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎవరిని వరించనున్న దానిపై ఇప్పుడు జిల్లాలో ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. రానున్న కాలంలో పార్టీ వ్యవహారాల్లో డీసీసీ అధ్యక్షులే కీలక పాత్ర పోషించనున్నారంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే బుధవారం సీడబ్ల్యూసీ సమావేశంలో చేసిన ప్రకటన పార్టీ నేతల్లో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. ఇప్పటికే పలువురు నేతలు ఈ పదవిని ఆశిస్తూ పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తుండగా.. తాజా ప్రకటనతో మరికొందరు కూడా రేసులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని దక్కించుకోవడానికి నేతలు గట్టిగా పోటీపడుతున్నారు. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తనను ఆ బాధ్యతల నుంచి తప్పించాలంటూ రెండేళ్ళుగా మొర పెట్టుకుంటున్నా ప్రత్యామ్నాయ నేత కానరాక నాటి పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆయనను కొనసాగించుకుంటూ వచ్చారు. రేవంత్ రెడ్డి స్థానంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించి నెలలు గడుస్తున్నా కూడా కొత్త కార్యవర్గం, డీసీసీ అధ్యక్షుల నియామకం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. జాప్యం జరుగుతున్న కొద్ది ఈ పదవిని ఆశిస్తున్న నేతల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నేతలందరూ ఇప్పుడు ఆ అవకాశం కనిపించకపోవడంతో ముందస్తుగా డీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్నారు. ఒకవైపు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తూనే మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కనుసన్నల్లో పడేందుకు నానాతంటాలు పడుతున్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జిగా మీనాక్షి నటరాజన్ ఇటీవలే బాధ్యతలు చేపట్టడంతో నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేపట్టారు.*

## సంతకాల సేకరణ..

ఈ పదవిని ఆశిస్తున్న ఒకరిద్దరు నేతలు తమకు మద్దతుగా నేతల సంతకాలను సేకరిస్తున్నారని కూడా ప్రచారం జరుగుతోంది. డీసీసీ అధ్యక్ష నియామకంలో మీనాక్షి నటరాజన్ వినూత్న పద్ధతిని అవలభించే అవకాశం ఉందని తెలియడంతో జిల్లాలో తమకే మద్దతు బలంగా ఉందంటూ చాటుకునేలా వివిధ వర్గాలకు చెందిన.. అనుబంధ సంఘాలకు చెందిన నేతల సంతకాలు కూడా సేకరించే పనిలో పడ్డారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఎవరికి వారు డీసీసీ అధ్యక్ష పదవి తమకేనని ధీమాను వ్యక్తం చేస్తూ ఆ మేరకు తమ అనుచర గణానికి కూడా సమాచారం అందిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ఈ నియామకం ఆసక్తికరమైన చర్చకు దారి తీసింది.

### పార్లమెంట్, అసెంబ్లీ ఇన్ చార్జిలు కూడా...

కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి వెలిచాల రాజేందర్ రావు, కరీంనగర్ అసెంబ్లీ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ ఇద్దరూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీపడుతున్నారు. ఈ ఇద్దరు ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి తమ మనసులో మాటను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తమకు అవకాశం ఇస్తే జిల్లాలో పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలుస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు మద్దతును కూడగట్టుకునేందుకు కూడా ఈ ఇద్దరు నేతలు గుట్టుచప్పుడు కాకుండా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

### తెరపైకి బీసీ నినాదం...

రాహుల్ గాంధీ ప్రకటన నేపథ్యంలో రాష్ట్రంలో చేపట్టిన కులగణన తర్వాత కాంగ్రెస్ పార్టీలో బీసీ నినాదం బలంగా వినిపిస్తోంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సందర్భంగా పార్టీ నాయకత్వం అనూహ్యంగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు చేయాల్సి వచ్చింది. పార్టీ ఓటమి తర్వాత ఈ అభ్యర్థిత్వంపై కేబినెట్ లోనూ.. పార్టీ పెద్దల్లోనూ తీవ్ర చర్చ జరిగిందని కూడా తెలుస్తోంది. ఈ క్రమంలో అగ్రవర్ణాల కంటే బీసీ, ఎస్సీల నుంచి సమర్థులైన నేతకు డీసీసీ బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందనే ప్రతిపాదనలు వస్తున్నాయి. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళి మరీ కులగణనకు మద్దతుగా ధర్నాలో పాల్గొని బీసీలకు వెన్నుదన్నుగా ప్రకటించిన నేపథ్యంలో బీసీ నేతల్లోనూ ఆశలు పెరుగుతున్నాయి.

### ఆశల పల్లకిలో నేతలు..

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని పలువురు నేతలు ఆశిస్తూ తెరచాటు ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నారు. వెలిచారల రాజేందర్ రావు, పురుమల్ల శ్రీనివాస్, ఆకారపు భాస్కర్ రెడ్డి, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, మల్లిఖార్జున రాజేందర్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డితో పాటు మరికొందరు నేతలు కూడా డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. అదే సమయంలో కవ్వంపల్లి స్థానంలో మరో ఎస్సీ సామాజికవర్గం నుంచి నేతకే అవకాశం ఇవ్వాలని భావిస్తే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేరు కూడా పరిశీలనలో దని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

### మంత్రులే కీలకం..

కరీంనగర్ డీసీసీ అధ్యక్ష నియామకం విషయంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సూచనలే కీలకం కానున్నాయని తెలుస్తోంది. అయితే ఈ ఇద్దరు ఏకాభిప్రాయంతో ఒకే పేరును సూచించడం సాధ్యమేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గడిచిన 15 మాసాలుగా ఈ ఇరువురి మధ్య సఖ్యత లేదని తేల్చడానికి పలు సందర్భాలు ఉదాహరణగా నిలిచిన నేపథ్యంలో డీసీసీ అధ్యక్ష నియామకం కొత్త చిక్కును తెచ్చి పెట్టడం ఖాయమని అంచనా వేస్తున్నారు. ఒక వర్గానికి చెందిన వారికి దక్కితే మరో వర్గం సహకరించడం అనుమానమేనని చెబుతున్నారు. శ్రీధర్ బాబు అండదండలతో సుడా చైర్మన్ గా నరేందర్ రెడ్డి నియామకం నాటి నుంచి మంత్రి పొన్నం వర్గీయులు ఎవరూ కూడా ఇప్పటికీ ఆయనతో కలిసి పని చేయడం లేదన్న విషయం బహిరంగ రహస్యం. నగర పార్టీ అధ్యక్షునిగా ఉన్నా కూడా నరేందర్ రెడ్డితో పొన్నం అనుచర గణం పూర్తిగా వ్యతిరేక భావనతో ఉన్నారు. ఈ నేపథ్యంలో డీసీసీ అధ్యక్ష పదవి నియామకం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కాకా రేపుతోంది.




## మోడల్ ఎంసెట్‌ను జయప్రదం చేయండి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి 19 వరకు జరిగే ఆన్లైన్ పరీక్షలను జయప్రదం చేయాలని పోస్టర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ ఈనెల 15,16,17,18,19 తేదీలలో జరిగే మోడల్ ఎంసెట్ ఆన్లైన్ మరియు నీట్ పరీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంటర్ పరీక్షలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు మోడల్ ఎంసెట్, నీ పరీక్షను వినియోగించుకొని వారి భవిష్యత్తుకు మార్గం వేసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు,100 రూపాయలు ఎంట్రీ ఫీజు వివరాలకు 8143091502,8106351287 నంబర్లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్,జిల్లా ఉపాధ్యక్షులు వినయ్,జిల్లా సహాయ కార్యదర్శి ఇషక్,నాయకులు సందేశ్,అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్యుఐ)54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డిసిసి కార్యాలయంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎన్ఎస్యుఐ జండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్ఎస్యుఐ జిల్లా నాయకుడు బసవేని తేజస్ మరియు ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకుడు తాళ్ల సుమంత్ ఆధ్వర్యంలో జరిగినవి. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 1971 లో మాజీ ప్రధాని ఉక్కుమహిళ ఇందిరా గాంధీ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం ఎన్ఎస్‌యుఐని స్థాపించారని అన్నారు. మొదట నరేందర్ రెడ్డి ఇందిరాచౌక్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి




నుండి ఎన్ఎస్యుఐ నాయకులు కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీతో డిసిసి ఆఫీస్‌కు చేరుకుని జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పెద్దపల్లి జిల్లాల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండితాజ్, అక్బర్ అలీ ఎన్ఎస్యుఐ నాయకులు సాయి,కోరేపు వెంకటేష్, అజయ్,విక్రమ్ గౌడ్ తది తరులు పాల్గొన్నారు.



## వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గీతా భవన్ చౌరస్తాలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ నెత్తిన పెట్టుకొని ప్లే కార్డులతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ 50కి పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం,జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్, సుంకరీ సంపత్,ఎడ్ల రమేష్,డి.నరేష్ పటేల్, నాయకులు గజ్జల శ్రీకాంత్, జి.తిరుపతినాయక్, తిప్పారపు సురేష్, రాయి కంటి శ్రీనివాస్, పుల్లెల మల్లయ్య, కె నరేష్, కొంపెల్లి అరవింద్, కనకరాజు, సందేశ్, రాజు, విజయ్, అరవింద్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్రకార్యాలయంలో సంఘటన మంత్రి చంద్ర శేఖర్‌ని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు పి.సుజాత రెడ్డి కలిశారు.**

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రుణం మాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలపడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ పమెలా సత్పతిని కలిసి రైతు సమస్యలపైవినతి పత్రం ఇవ్వడం జరిగిందని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కాంతాల శ్రీనివాస్ రెడ్డి,కంది రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కాంతాల శ్రీనివాస్ రెడ్డి,కంది రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలుకు వ్యతిరేకంగా, తక్షణమే స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు



చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా గౌరవాధ్యక్షులు పొనగంటి కేదారి, జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కంది రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు అందె తిరుపతి,గోలి బాపు రెడ్డి, బందేల శ్రీనివాస్, ఎం.డి.ఉస్మాన్ పాషా,భాషవేణి మహేందర్,కనుకయ్య, మల్లయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్.ఎస్.యు.ఐ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 55వ ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి ఎన్ఎస్‌యుఐ జెండా ఆవిష్కరణ చేశారు. ఎన్ఎస్ఐ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకుంటూ సంబరాలు చేసుకున్న ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలు నాయకులు పాల్గొన్నారు.



## దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి

**జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఏకాత్మత మానవత వాదం, అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి కొనసాగుతుందని, దేశంలో ఏ పార్టీకి లేని విధానం, సిద్ధాంతం బిజెపికే ఉన్నాయని, ఆ పార్టీ అనుసరించిన విధానాలు మార్గాలతోనే ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన నెంబర్ వన్ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున గంగాధర బిజెపి క్రియాశీలక సభ్యుల సమావేశం మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఆరు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలతో కలిపి (ఎన్ డి ఏ) ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదల భాస్కర్, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సుద్దాల రవీందర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకుల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి రెండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బొమ్మ కంట రాజిరెడ్డి, ఒడ్నాల రాజు, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్, మండల అధికార ప్రతినిధి సరువు శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, రేగుల భార్గవ్, పెద్దపెల్లి కొమురయ్య, భయం మండల అధ్యక్షులు దెయ్యాల ప్రణయ్, ఉపాధ్యక్షులు అనిల్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నరసింహారెడ్డి, కోళ్ల శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, కట్ల శ్రీను, మహేష్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ దేవాలయంలో కళ్యాణమండపానికి భూమిపూజ



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ 53వ డివిజన్ కాశ్మీర్ గడ్డ ప్రాంతంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో నిర్మించనున్న కళ్యాణ మండపానికి నగర మాజీ మేయర్, బీజేపీ నాయకుడు సునీల్ రావు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వారి సహకారంతో వచ్చినట్లయితే ఏ దేవాలయం కూడా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టీ.శ్రీదేవి చంద్రమౌళి, కేశవరెడ్డి కనకయ్య, శంకరయ్య, ముత్తయ్య, కోటయ్య, బోనాల విజయ్, వెంకటేశ్వరరావు, మహేందర్, శ్రీకాంత్, కమలాకర్, అజయ్, రాజు, నరేందర్, రాజేశం, విజయ భాస్కర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్లను శాస్త్రీయ పద్ధతిలో ఏర్పాటు చేయాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగరపాలక సంస్థలో కొత్తగా విలీనమైన గ్రామాలను కలుపుకొని నూతనంగా ఇంకో ఆరు డివిజన్లను చేస్తూ మొత్తం 66 డివిజన్లకు గాను నగరాన్ని విభజిస్తున్న సమయంలో మున్సిపల్ అధికారులు డివిజన్ల బౌండరీలను నిర్ధారిస్తూ తయారు చేసినట్లుగా సోషల్ మీడియా ద్వారా బయటికి రావడం జరిగింది. దానిని పరిశీలించినట్లయితే నగరంలోని రోడ్లను బేస్ చేసుకొని చేసినట్లుగా కాకుండా ఇంటి నెంబర్లను మరియు రెవెన్యూ డివిజన్ పద్ధతిలో డివిజన్లను ఏర్పాటు చేసినట్టుగా కనిపిస్తున్నది అలా చేయడం వలన సానిటేషన్ కు చాలా ఇబ్బందులు ఏర్పడతాయని మాజీ కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు కంసాల శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ చావత్ బాజ్ పేయికి వినతిపత్రం అందించారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే డివిజన్లకు సరిహద్దులు ఆ డివిజన్లో ఉన్న రోడ్లను బేస్ చేసుకొని చేయాలని కోరారు... ఇంటి నంబర్ల ద్వారా చేస్తే ఒక్కొక్క డివిజన్లో ఒక ఆకృతి వస్తుందన్నారు. కమిషనర్ స్పందిస్తూ సోషల్ మీడియాలో వచ్చిన వాటిని నమ్మాల్సిన అవసరం లేదన్నారు. తాము అధికారికంగా తెలియజేసి ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తామని చెప్పారు.

# బిజెపి విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కండి

**సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తా వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మర్రి వెంకటస్వామి పూలమాల వేసి నివాళు లర్పించి,బిజెపి విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ భారత దేశంలో కులం,మతం కన్నా దేశం ముఖ్యమని, విభిన్న జాతులు, సంస్కృతులు,భాషలు, మతాలు కలిసి ఉండాలని ఉద్దేశంతో స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి అనేకమంది యువకులు తమ ప్రాణాలను సైతం దేశం కోసం తృణప్రాయంగా విడిచిపెట్టారని అలాంటి అమరవీరుల ఆశయాలకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని, కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రజల ఐక్యతను విచ్చినం చేయడానికి బిజెపి కుటిల ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కిన్నెర మల్లవ్వ, బీర్ల పద్మ, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, మచ్చ రమేష్, బోనగిరి మహేందర్, సాయవేణి రాయమల్లు, కంది రవీందర్ రెడ్డి, నాయకులు కొట్టే అంజలి, మామిడిపెల్లి హేమంత్ కుమార్, సాంబరాజు, నగునూరి రమేష్, భూక్యా శారద, లక్ష్మీ, బీర్ల మంగ, సత్తవ్వ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు



**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర, ఎలగందల్ టైమ్స్:** గంగాధర మండలం ఇస్లాంపూర్‌లో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట, ఉప్పరమల్యాలలో పోచమ్మ బోనాలలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా పండుగలు నిలుస్తాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం ఇస్లాంపూర్ లో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయం లో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఉప్పరమల్యాల లో నిర్వహించిన పోచమ్మ బోనాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నెత్తిన బోనమెత్తి గ్రామస్తులతో కలిసి పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లారు. కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,ముద్దం జమున నగేష్ ,వంగ శ్రీధర్ గౌడ్, దోమకొండ మహేష్,కర్ర బాపు రెడ్డి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీకొండ మధు, పెంచాల చందు, ముచ్చె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్లో ఆల్ ఇండియా 3వ ర్యాంకు



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఆంగ్ల భాషకు విశిష్టత ఉన్నదని, ప్రపంచంలో అత్యధిక జనాబా ఆంగ్ల భాషలో మాట్లాడుతారని మరియు ఆంగ్ల భాష ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని సొంతం చేసుకుంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థి జాతీయ స్థాయి యునిఫైడ్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ఆల్ ఇండియా 3 వ ర్యాంకు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు హాజరై మాట్లాడారు. ఆంగ్ల భాష ద్వారా ఖ్యాతి పొందడమే కాకండా ఉద్యోగ సాధన కూడా సులభతరం చేయగలుగుతామని తెలుపుతూ ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష ద్వారా ఆసక్తి కనబర్చడమే కాకుండా ధారళంగా మాట్లాడేందుకు కృషి చేసి ఉపాధి అవకాశాలను మెరుగు పర్చుకోవడం ద్వారా ఉత్తమంగా సమాజంలో ఉంటారని వారు తెలిపారు. జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో పాఠశాలకు చెందిన ఎం. శివేన్ రెడ్డి, 7వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చి జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు సాధించడంతో పాటు రూ.10,000 నగదు బహుమతిని గెల్చుకోవడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ విజేతకు ప్రశంసా పత్రం బహుకరించారు.

## కేడి, డిసి, రౌడీ సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** కొన్ని సంవత్సరాల నుండి దొంగతనము ఇతర కేసులలో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన వారిపై హిస్టరీ షీట్స్ ఉన్న వారిని హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వారి యొక్క జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సత్ప్రవర్తనతో మెలగాలి ఆని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.మంచి ప్రవర్తనతో జీవించాలని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, కోహెడ ఎస్ఐ అభిలాష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

**పాదయాత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మండల ఇన్చార్జి గడ్డం విలాస్ రెడ్డి**

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, భారత రాజ్యాంగం పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్,మండల ఇన్చార్జి గడ్డం విలాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లే, రేకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రెండు గ్రామాల్లో పెద్ద ఎత్తున కొనసాగింది. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని, సార్వభౌమత్వ, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లో నూ మానవత్వాన్ని కల్పించడానికి కులమాత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగము కల్పించిందన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, వంగర మల్లేశం, కాటం సంపత్ రెడ్డి, అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు ముక్క భాస్కర్, నాగుల, సతీష్, మార్క రాజు, మాజీ సర్పంచులు పిట్టల రజిత శ్రీనివాస్, శ్రీమూర్తి రమేష్, గ్రామ శాఖల అధ్యక్షులు గాదెపాక సునీల్, చందబోయిన సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






## విలాసాగర్‌లో ముందస్తు బడిబాట

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** బోయినపల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నుండి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో బడి ఈడు పిల్లలు ఎంత మంది ఉన్నారని గుర్తించి వారి వారి ఇండల్లోకి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల జరిగే లాభాలు, విద్యార్థులకు ప్రభుత్వ నుంచి వచ్చే సదుపాయాలను గురించి పాఠశాల ఉపాధ్యాయ బృందం వివరించారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత భోజన సౌకర్యంతోపాటు పాఠ్యపుస్తకాలను, దుస్తులను అందజేస్తుందని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం మల్లేశం, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి ,మధుసూదన్, మోహనకృష్ణ, పిడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ బిల్లులు తక్షణమే చెల్లించండి

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** ప్రజల కోసం అప్పులు చేసి, ఆస్తులమ్మి పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు ఏళ్ల తరబడి పెండింగ్ బిల్స్ చెల్లించకపోవడం దుర్మార్గమని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటనలో డిమాండ్ చేశారు. సుస్థిర అభివృద్ధి సాధనలో భాగంగా "గ్రామ పంచాయతీ పురోగతి"లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 6 గ్రామాలు ర్యాంకులు సాధించడం హర్షణీయమన్నారు. తెలంగాణలో 25 గ్రామ పంచాయతీలు ర్యాంకులు సాధిస్తే వాటిలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తిమ్మాపూర్, బండపల్లి(చందుర్తి మండలం), గంగ్రపల్లి (జమ్మికుంట మండలం), బల్వంతపూర్ (మల్యాల మండలం), రుద్రంగి, ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీలు మెరుగైన ర్యాంకులు సాధించడం సంతోషదాయకమని ఆయా పంచాయతీల అభివృద్ధిలో కీలకంగా పనిచేసిన నాటి సర్పంచులు, అధికారులకు అభినందనల తెలిపారు. ఇతర పంచాయతీలు కూడా సుస్థిర అభివృద్ధి సాధన కోసం కృషి చేయాలని కోరారు.




## బీజేపీ క్రియాశీల సభ్యుల సమావేశం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ పట్టణం బిజెపి జిల్లా కార్యాలయంలో పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ అభియాన్ దినోత్సవాన్ని పునర్కరించుకొని క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై పార్టీ అనుసరిస్తున్న విధివిధానాలను చదివి వినిపించారు. అలాగే పార్టీ సాధించిన విజయాలను గుర్తు చేస్తూ కార్యకర్తలు బూత్ స్థాయిలో కష్టపడి పనిచేస్తూ బిజెపికి విజయాలను అందించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలను ఎప్పటికప్పటికీ ఎండగట్టాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన అన్ని వర్గాల వారు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో అభియాన్ కన్వీనర్ ఎం.ప్రకాష్ మాజీ పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ జిల్లా ఎన్నికల కన్వీనర్ బండ రమణారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ పర్వతం మల్లేశం మామిడి రమేష్ బండారు శ్రీనివాస్, వంగల రవి జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి గోదారి నరేష్ బూత్ అధ్యక్షులు వినీత్ విష్ణు ప్రసాద్ రావు పాలూజు ప్రకాష్ బండ రాకేష్ రమేష్ రవిచంద్ర దయ్యాల మల్లేశం శ్రీకాంత్ ఎర్రోళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## గొప్ప కమ్యూనిస్టు యోధుడు చంద్ర రాజేశ్వరరావు

**సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భారతదేశంలో అణగారిన వర్గాల కోసం సమ సమాజ స్థాపన నిర్మాణం కోసం తన జీవితాన్నే ధారబోసిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కొనియాడారు. బుధవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేశ్వరరావు చిత్రపటానికి వెంకటస్వామి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు ఉన్నత విద్యను అభ్యసించి కార్మిక, కర్షక, పేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి ప్రజల కోసం పనిచేసిన నాయకుడని అన్నారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు, పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కిన్నెర మల్లవ్వ, పిట్టల సమ్మయ్య, మచ్చ రమేష్, బోనగిరి మహేందర్, కంది రవీందర్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ చారి,కొట్టే అంజలి, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల విచారణ పూర్తిచేయాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రేషన్ డీలర్ షాపు వారిగా రేషన్ కార్డుల విచారణ ప్రక్రియను పూర్తి చేసి.. యాప్‌లో వివరాలను నమోదు చేయాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రేషన్ కార్డులు, ఇందిరమ్మ నివాస గృహాల అంశాల పై వార్డు ఆఫీసర్లతో సమీక్షా సమావేశం జరిగింది. కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సమక్షంలో సివిల్ సప్లై శాఖ అధికారులు ఇచ్చిన ఆప్ మరియు లబ్దిదారుల ఎంపిక విచారణ ప్రక్రియ, పరిగణలోకి తీస్కోవాల్సిన అంశాలు, యాప్ లో పొందుపరిచే వివరాలు తదితర పారామీటర్స్ పై వార్డు ఆఫీసర్లు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పై కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ వార్డు ఆఫీసర్లకు సలహాలు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ ఖాదర్ మొహియుద్దీన్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.




THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
ONE FAMILY. ONE VISION. ONE MISSION
SCCL

FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE

సింగరేణి
ఉద్యోగులకు రిటైర్డ్ వారికి

క్యాష్ లెస్
నగదు రహిత వైద్య సేవలు

లాప్రో
స్కోపి సర్జరీ



Helpline :
9985 104 108

సివిల్ హాస్పిటల్ ప్రక్కన
కరీంనగర్